లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జహీరాబాద్ మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ

రాజీ మార్గంతోనే కేసులు సత్వర పరిష్కారం

జహీరాబాద్, మార్చి 8: రాజీమార్గంతోనే కేసులు సత్వర పరిష్కారం అవుతాయని, తద్వారా డబ్బు ఆదా అవుతుందని జహీరాబాద్ మున్సిఫ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్‌లో సీనియర్ కోర్టు విభాగంలో 107 కేసులు పరిష్కారం కాగా బ్యాంకు సీఎల్వీ, ఎస్‌వోపీ, సైబర్‌క్రైమ్ కేసుల నుంచి రూ.77.65 లక్షలు వసూలయ్యాయి. జూనియర్ కోర్టు విభాగంలో 213 కేసులు పరిష్కారం కాగా రూ.8.75 లక్షలు వసూలు కావడంతోపాటు మొత్తం 319 కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరికృష్ణ తెలిపారు. అనంతరం ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా న్యాయవాదులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, బార్ ప్రెసిడెంట్ గోపాల్, వైస్ ప్రసిడెంట్ మానేన్న, పోలీసు అధికారులు, న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ ఆంథోనీరెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 8: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాల చైర్మన్ ఆంథోనీరెడ్డి పేర్కొన్నారు. శనివారం విద్యానగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో సస్టేయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఆంథోనీరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు, ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆసక్తి మేరకు తల్లిదండ్రులు ఆయా రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను పాఠశాల చైర్మన్ ఆంథోనీరెడ్డి ప్రిన్సిపాల్ ప్రమీలతో కలిసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

ఉగాది, శ్రీరామ నవమిని ఘనంగా జరుపుకొందాం

పటాన్‌చెరు, మార్చి 8: ఉగాది, శ్రీరామ నవమిని ఘనంగా జరుపుకుందామని పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని కోదండ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉగాది, శ్రీరామనవమి పండుగలను ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈనెల 30న ఉగాది, ఏప్రిల్ 6న శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహించేందుకు పండితులు నిర్ణయించారు. దీనికి పట్టణ పెద్దలు సమ్మతి తెలిపారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఉగాది, శ్రీరామ నవమి పండుగలను గొప్పగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్ సఫాన్‌దేవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, మాణిక్యం, నివర్తిదేవ్, నాయికోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పీఠాధిపతులను గజమాలతో సన్మానిస్తున్న వీరశైవ జంగమ సమాజం సభ్యులు

వైభవంగా పీఠాధిపతుల రథయాత్ర

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 8: జిల్లాలోని బర్దీపూర్ దత్తపీఠం పీఠాధిపతులు దత్తగిరి మహరాజ్ సిద్దేశ్వరానందగిరి, మారాజుల రథయాత్ర శనివారం వైభవంగా జరిగింది. సంగారెడ్డిలోని దత్తగిరి ఆశ్రమం నుంచి కంది మండలంలోని ఎస్ఎస్ గార్డెన్స్ వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో వారు మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా కుంభమేళలో దత్తగిరి ఆశ్రమం ఆధ్వర్యంలో భక్తులకు భోజన ఏర్పాట్లతోపాటు ప్రభుత్వానికి సహకరించడం, భక్తులకు సేవ చేసినందుకు తొలిరోజే దత్తగిరి మహారాజ్ సిద్దేశ్వరానందగిరికి 1008 మహా మండలేశ్వర్ బిరుదులు ఇచ్చి సత్కరించామన్నారు. అనంతరం వీరశైవ జంగమ సమాజం ఆధ్వర్యంలో పీఠాధిపతులను గజమాలతో సన్మానించారు. త్రివేణి సంగమ అమృత తీర్థం, ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వీరశైవ జంగమ సమాజం పట్టణ అధ్యక్షుడు మడుపతి వీరేశం, ప్రధాన కార్యదర్శి శివకుమార్, గంగాధర్, మహేశ్వర్, విశ్వప్రసాద్, సోమనాథ్, శివప్రసాద్, చంద్రశేఖర్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లెక్చరర్ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న టీబీఈఎస్ఎస్ నాయకులు

లెక్చరర్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

జహీరాబాద్, మార్చి 8: జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలు సాధించిన గిరిజన యువకులకు టీబీఈఎస్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం జహీరాబాద్‌ని హౌసింగ్ బోర్డు కాలనీలోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని మల్చల్మా తండాకు చెందిన తూకారం రాథోడ్, విట్టునాయక్ తండాకు చెందిన శంకర్ చావ్వాన్ జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగం సాధించినందుకు తాలూకా టీబీఈఎస్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరతం మాట్లాడుతూ గిరిజన యువతీ, యువకులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనన్నారు. కార్యక్రమంలో తులసీరాంరాథోడ్, అర్జున్ చావ్వాన్, సుభాశ్‌రాథోడ్, మోతీరామ్‌రాథోడ్, తుకారంచా వ్వాన్, హన్మంత్‌పవార్, హీరురాథోడ్, జైసింగ్‌రాథోడ్, వాసునాయక్, కేషునాయక్ ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 14,307 కేసులు పరిష్కారం

- బాధితులకు రూ.4.94కోట్ల పరిహారం
- రాజీతో కేసులు పరిష్కరించుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

బాధితులకు నష్టపరిహారం పత్రాలు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర

సంగారెడ్డి, మార్చి 8:దీర్ఘకాలికంగా కోర్టుల్లో ఉన్న కేసులను రాజీ చేసుకొని పరిష్కరించుకోవాలని, జాతీయ లోక్ అదాలత్‌లో 14,307 కేసులు పరిష్కరించామని ప్రధాన న్యాయమూర్తి భవానీచంద్ర అన్నారు. శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. లోక్ అదాలత్‌ను న్యాయమూర్తి భవానీచంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టుల్లో రాజీ చేయదగ్గ పోలీసు కేసులు, భార్యాభర్తల వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంకు తదితర రాజీఅయ్యే కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్‌తో రాజీ చేసువాలన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాల తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా కోర్టులో ఉన్నటువంటి కేసులను రాజీ చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో 14,307 కేసులను పరిష్కరించి రూ.4,94,62,684 కోట్ల పరిహారం ఇప్పించామన్నారు. అత్యధికంగా క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు 13,715 పరిష్కారమయ్యాయన్నారు. సివిల్ కేసులు-12, మోటరు వాహన ప్రమాద పరిహారం కేసులు 32, ప్రీ లిటిగేషన్ కేసులు10, బ్యాంకు రికవరీ కేసులు 254, సైబర్ క్రైమ్ కేసులు 102, భూసేకరణ కేసులు 1, విద్యుత్ చౌర్యం నిరోధక కేసు 181లను పరిష్కరించి బాధితులకు రూ.4,94,62,684కోట్లు అందజేశామన్నారు. ఇరువర్గాల కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయం, ఆర్థికంగా వృథా చేసుకుని నష్టపోవద్దని న్యాయమూర్తి సూచించారు. లోక్ అదాలత్‌లో మొదటి అదనపు సెషన్ జడ్జి జయంతి, రెండో అదనపు జిల్లా సెషన్ జడ్జి కృపార్జున్, మూడో అదనపు సెషన్స్ జడ్జి సునీతారవీంద్రరెడ్డి, ప్రధాన సివిల్ జడ్జి రాధాకృష్ణచౌహాన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది ప్రభుధాన్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిని కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

జహీరాబాద్: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు, నాయకురాలను ఘనంగా సన్మానిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు నామ రవికిరణ్

సదాశివపేట: మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానిస్తున్న నాయకులు

గుమ్మడిదలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లాలో ఘనంగా మహిళా దినోత్సవం ● ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శనివారం మహిళా దినోత్సవాన్ని సంగారెడ్డి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను పలువురు సన్మించి, ప్రశాంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళాప్రతినిధులు, ఉద్యోగులు, నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

- న్యూస్ నెట్‌వర్క్, సంగారెడ్డి, మార్చి 8



చౌటకూర్: మండలంలోని చక్రియాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చక్రియాల, హున్నాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ కూలీలను సత్కరిస్తున్న గ్రామస్తులు

జిన్నారం: మహిళా దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తల్లిదండ్రులు

అందోల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్యులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

జిన్నారం: క్రికెట్‌లో గెలిచి ప్రశంసాపత్రాలు చూపుతున్న మహిళలు

మహిళా దినోత్సవంలో పాల్గొన్న నాయకులు, మహిళలు

బూచినెల్లి శివారులో కంకరతేలిన రోడ్లను పరిశీలిస్తున్న సీపీటీయూ నాయకులు, కార్మికులు

కంకర తేలిన రోడ్లతో అవస్థలు

జహీరాబాద్, మార్చి 8: బూచినెల్లి సమీపంలోని పారిశ్రామికవాడ ప్రాంతంలో రోడ్లపై తేలిన కంకరతో కార్మికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీటీయూ జిల్లా సహాయకార్యదర్శి మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జహీరాబాద్ మండలంలోని బూచినెల్లి, బుర్ధిపాడ్, తుంకుంట గ్రామాలకు వెళ్లే రోడ్లను సీపీటీయూ నాయకులు, కార్మికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్-ముంబయి జాతీయరహదారి పక్కనే ఉన్న పారిశ్రామికవాడ ప్రాంతం గుండా ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లపై కంకర తెలి, గుంతలు పడి పూర్తిగా అధ్వానంగా మారాయన్నారు. ఈ రోడ్డు మార్గాల గుండా రాకపోకలు సాగించే కార్మికులు, ప్రజలు ప్రాణాలను ఆరచేతిలో పెట్టుకుని గమ్యస్థానాలకు చేరుకోవాల్సినే దుస్థితి నెలకొందన్నారు. రోడ్లు బాగుచేయాలని పలుమార్లు సంబంధిత ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రకరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ధ్యానంతో జ్ఞానం పెరుగుతుందంటూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న కేజీబీవీ విద్యార్థులు

ధ్యానంతో జ్ఞానం పెరుగుతుంది..

పుల్కల్, మార్చి 8: ధ్యానంతో జ్ఞానం పెరుగుతుందని హాట్ పుల్‌నెస్ సంస్థ నాయకురాలు సుజాత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల కస్తూర్భా పాఠశాలలో ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ధ్యానాన్ని అలవాటు చేసుకుంటే విద్యపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ధ్యానం చేయడం వల్ల మనశ్శాంతి కూడా లభిస్తుందన్నారు. కార్యక్రమాన్ని పదహారు వారాలుగా నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయడంతో చదువుపై పట్టు సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పురుషోత్తం, లావణ్య శివకుమార్, వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్

నారాయణఖేడ్, మార్చి 8: నారాయణఖేడ్‌లోని సమీకృత వసతి గృహాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు సమకూరుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వసతి గృహంలోని బాత్ రూంలను, వంట గదిని పరిశీలించారు. వసతి గృహంతోపాటు పరిసరాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని తనిఖీ చేశామని చెప్పారు. వసతి గృహంలోని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు.

ఉద్యాన కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

జహీరాబాద్, మార్చి 8: హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ కొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉద్యాన వన కళాశాల విద్యార్థులు శనివారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలో క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా రైతులు పంటల సాగులో వినియోగించే ఎరువులు, మందుల కొనుగోలు, కూరగాయల నర్సరీలో నారు పెంచడంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, పంటల సాగు చేసేందుకు వినియోగించే యాంత్రీకరణ పరికరాల గురించి రైతులు, సంబంధిత ఉద్యాన వన శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. పసుపు బాయిలర్, అరటి శ్రెడ్డర్ మల్టీపుల్ మల్చర్ గురించి అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారి వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్‌కుమార్, ఉద్యాన వన కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో పుస్తెలతాడు లాక్కునే ప్రయత్నం

నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగింత

హత్నూర, మార్చి 8:మహిళ కండ్లల్లో పొడర్ చల్లి మెడలోని బంగారు పుస్తెలతాడు లాక్కోవడానికి ప్రయత్నించగా, మహిళ అరవడంతో స్థానికులు నిందితుడిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన హత్నూర మండలం నాగారం శివారు వడ్డెపల్లి-సోలక్‌పల్లి ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిప్పల్‌తుర్తి సుగుణ కల్లు విక్రయించడానికి రోడ్డు పక్కనున్న దుకాణంలో కూర్చుంది. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై కల్లు తాగడానికి వచ్చారు. దీంతో ఆ మహిళ బాటిల్ నుంచి కల్లు జగ్గులో పోస్తున్న క్రమంలో వారు ఆమె కండ్లల్లో పొడర్ చల్లి మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు లాక్కునే ప్రయత్నం చేశాడు. అప్రమత్తమైన మహిళ కేకలు వేయడంతో బైక్‌పై ఉన్న వ్యక్తి పారిపోగా, చోరీకి యత్నించిన వ్యక్తిని స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. నిందితుడు సంగారెడ్డి పట్టణానికి చెందిన విజయ్‌కల్యాణ్‌గా గుర్తించినట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న మిత్రులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చౌటకూర్, మార్చి 8: మండలకేంద్రం చౌటకూర్‌లో 1998-99 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 26 ఏండ్ల తర్వాత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులందరూ స్థానిక జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఒకే చోట చేరి సంబురాలు జరుపుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు నారాయణ, సాయిబాబా, రామకృష్ణ, దిగంబర్, కృష్ణారెడ్డిలను పూల మాల, శాలువాలతో ఘనంగా సత్కరించి, మెమోంటోలు అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉజ్వల భవిష్యత్తు

నాగల్‌గిద్ద, మార్చి 8: విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఉజ్వల భవిష్యత్తుతో పాటు ఉత్తమ విజయాన్ని అందుకోవడానికి అవకాశం ఉంటుందని ఎంఈవో మన్నద కిశోర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గుచూపద్దని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా ఆలోచన చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్ రావ్, ఎస్ఐ సాయిలు, మనూర్ ఎంఈవో రాజశేఖర్, ప్రధానోపాధ్యాయుడు బాబు శెట్టి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు శేరికార్ రమేశ్, లింగం, సంగమేశ్వర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

రేపు జాబ్ మేళా

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 8: టాస్క్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎన్ కంపనీలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ కోసం బీఎస్సీ, ఎంఎస్సీలలో కెమిస్ట్రీ కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు 2024, 2025లో కోర్సు పూర్తి చేసి ఉండాలని స్పష్టం చేశారు. వేతనం ఏడాదికి రూ. రెండున్నర లక్షలతోపాటు బస్, క్యాంటీన్, బోనస్, నైట్ షిఫ్ట్ అలవెన్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తారని చెప్పారు.

రెండు రోజులు
తాగునీరు బంద్

పటాన్‌చెరు, మార్చి 8: మరమ్మతుల కారణంగా రెండురోజులు మిషన్‌భగీరథ నీరు బంద్ కానున్నదని మిషన్ భగీరథ నిర్వహణ అధికారి విజయలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సంగారెడ్డి, అమీన్‌పూర్, పటాన్‌చెరు, కంది, కొండాపూర్, సదాశివపేట తదితర మండలాల్లో 48గంటలపాటు భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తామన్నారు. ప్రధాన పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం, సోమవారం నీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పుల్కల్, మార్చి 8: మండలంలోని పోచారంలో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5 లక్షలు, ఎస్‌డీఎఫ్ కింద రూ.5 లక్షలు, సీఆర్ఆర్ కింద రూ.10లక్షలతో పనులను మండల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ సూచించారు. నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మాదిగలకు న్యాయం చేయాలి

కోహీర్, మార్చి 8: ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగ ఉపకులాలకు 11శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుచేంద్ర కోరారు. శనివారం కోహీర్‌లోని ప్రధాన వీధుల గుండా డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవికుమార్, మాజీ ఎంపీటీసీలు సురేందర్, రత్నయ్య, సంపత్‌కుమార్, నాయకులు సుధీర్‌కుమార్, కవేలి కృష్ణ, ఆనంద్, సునీల్, ఉల్లాస్, రాంచందర్, సందీప్, ముర్టల్, తదితరులున్నారు.

రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

చౌటకూర్, మార్చి 8:మండలంలోని బొమ్మారెడ్డిగూడెం తండాకు చెందిన తుకారం(65) శనివారం చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన తుకారం ఆర్డినెన్స్ పరిశ్రమలో ఉద్యోగిగా విధులు నిర్వహించి ఐదేండ్ల క్రితం విరమణ పొందారు. అనంతరం సంగారెడ్డిలో అద్దె ఇంట్లో ఉంటున్న తుకారంకు భార్య మంగ్లీ, ఐదుగురు కూతుళ్లు ఉన్నారు. వీరిలో ముగ్గురికి వివాహం చేయగా, మరో ఇద్దరికి వివాహం చేయాల్సి ఉన్నది. తరుచూ కుటుంబ కలహాలు జరుగుతుండటంతో మనస్తాపానికి గురయ్యారు. రెండు రోజుల క్రితం తండాకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి బొమ్మారెడ్డిగూడెం తండాకు వెళ్లారు. రెండు రోజుల పాటు ఇతర బంధువుల వద్ద ఉండి శనివారం పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకొని కార్మికుడు మృతి

హత్నూర, మార్చి 8: ఉరేసుకొని కార్మికుడు మృతి చెందిన ఘటన బోర్పట్ల శివారులో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన బనేశ్వర్(22) బోర్పట్ల శివారులోని ఎపిటోరియా యూనిట్-1 పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ సమీపంలోని లేబర్‌రూంలో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి తోటి కార్మికులతో కలిసి భోజనం చేసి రూంకు వెళ్లిపోయాడు. శనివారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీకి వెళ్లడం కోసం కార్మికులు బనేశ్వర్ ఉంటున్న రూం తలుపులు తీయగా ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. బనేశ్వర్ మనస్తాపం, కుటుంబ సమస్యలతో మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

I, KODURI SYAMALA, W/o. KODURI PURUSHOTHAM RAO, R/o. H.No. 3571, MIG IInd Phase, BHEL, Vidyuthnagar, Ramachandrapuram (M), Sangareddy (Dist), T.S. I Lost my original Passport No. K9206179, While Travelling from BHEL to Vidyuthnagar. If anybody found please Contact: 9866298553

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన